# వీధి కుళాయి

## గుడిసేవ సుందరరామయ్య

మా లచ్చి పేరు తెలియనివాళ్ళు మా వీదిలో లేరనే చెప్పాలి ముదురు రంగు నేత చీర కట్టి పువ్వుల జాకెట్టు తొడిగి రూపాయి బిళ్ళంత కుంకుమ బొట్టు ముఖాన పెట్టుకొని పెద్ద ముతయిదువులా కన్పిస్తుంది మాలచ్చి

బ్యాంకు ఆఫసర్‌గా పని చేస్తున్న నా దృష్టికి మాలచ్చి రావటం మీకు ఆశ్చర్యంగా వుండొచ్చు ఈ ఊరికి బదిలీ అయ్యాక ఇంటి కోసం నెల రోజులు వెదికాను చివరకు సిన్మాహాలు ప్రక్కవీదిలో వున్న ఈ ఇల్లు దొరికింది విశాలమైన గదులు మొజాయిక్ ఫ్లోర్లింగ్ గాలి వెలుతురు సమృద్ధిగా వున్న పరిసరాలు నన్నెంతో ఆకర్షించాయి అయితే లోపం ఎమిటంటే కుళాయి లేకపోవటం మాది మేడ మీది పోర్షన్ ఓనర్‌గారు క్రింద పోర్షన్‌లో వుంటారు నీళ్ల గురించి బెంగ పెట్టుకోనక్కర్లేదని కుళాయి రెండు నెలల్లో తమింట్లో పెట్టిస్తామని అంతవరకు బావినీళ్ళు వాడుకోవచ్చని త్రాగటానికి మాత్రం వీది కుళాయి దగ్గర్నుంచి రోజూ రెండు మూడు బిందెల నీళ్లను తెప్పించుకోవచ్చని ఓనర్‌గారు చెప్పారు

అతికష్టమ్మీద ఓ పనిమనిషి దొరికింది మొదటి వారం రోజులు మాత్రం రెగ్యులర్‌గా వచ్చి వీది కుళాయి నుండి నీళ్ళు తెచ్చి పెట్టింది క్రమేపి మమ్మల్ని ఇబ్బంది పెట్టడం మొదలెట్టింది కుళాయి వదిలే టైమ్‌కు వచ్చేది కాదు వచ్చినా నీళ్ళు దొరకనీయటం లేదని కాళీబిందెతో తిరిగి వచ్చేది అమ్మకైతే ఆ మనిషి నీళ్ళు తేవటం అసలు నచ్చటం లేదు

అది ఓ చేత్తో చుట్ట కాలుస్తూ మరో చేత్తో బిందెలో నీళ్ళు పట్టడం నేను చూశాను' ఏ నాడు పాపం చేసుకొన్నామో ఆ నీళ్ళే త్రాగాల్సిన గతి పట్టిందిరా' అని బాద పడింది అమ్మ అమ్మ ఇబ్బందిని అన్నపూర్ణ అర్థం చేసుకొంది పనిమనిషిని మాన్పించి తనే స్వయంగా వీది కుళాయి దగ్గరకు వెళ్ళి నీళ్ళు తేవటానికి నిర్ణయించుకొంది

అన్నపూర్ణ చెప్పగా నాకు మా లచ్చి గురించి తెల్సింది ఈ మా లచ్చి వీది కుళాయికి క్వీన్ లాంటిదండి ఆమె క్రింద ముగ్గురు నౌకర్లున్నారు కుళాయిలో వచ్చే నీళ్లను బిందెల్లో ఎట్టి నౌకర్ల ద్వారా యింటికి చేరవేస్తుందండి అందుకనే మిగతా వాళ్లకు నీళ్ళు దొరకటం లేదు నీళ్లతో వ్యాపారం చేస్తుందండి'

మరి నీళ్ళు పట్టుకోటానికి వచ్చిన ఆడవాళ్ళు ఎలా వూరుకొంటున్నారు? అని అడిగాను

మీరు చూస్తూనే వున్నారుగా' రోజూ బిందెలతో జరిగే యుద్ధంలో కనీసం పది బిందెలైనా పగిలిపోతున్నాయి' అంది అన్నపూర్ణ విచిత్రంగా కళ్ళు త్రిప్పుతూ

పోన్లే అనూ' ఆ గొడవలన్నీ మనకెందుకు? త్వరలోనే మనింటి క్కూడా కుళాయి వస్తుందని ఓనరుగారు చెప్పారుగా'

మీలాంటి బాద్యత కల ఆఫీసరే అలా అంటే ఎలాగండి?

నన్నేం చేయమంటావోయ్? అని అడిగాను ఆమె కళ్లల్లోకి చూస్తూ

ముందు ఆ మా లచ్చి దౌర్జన్యాన్ని అరికట్టాలి వీదిలో ప్రతి ఒక్కరికి నీళ్ళు దొరికే ఏర్పాటు చేయాలి' అంది దృడంగా

అన్నపూర్ణ పట్టుదల గల మనిషి ఏదైనా విషయాన్ని చేపట్టినదంటే దాని అంతు చూడనిదే నిద్రపోదు ఓ మంచిరోజు చూసి తన పుట్టిన రోజని సాకు చెప్పి మా వీదిలోని ఆడవాళ్లందర్ని (మా లచ్చిని మినహా) ఎల్చి గ్రాండ్‌గా పార్టీ యిచ్చింది టీలు త్రాగటం పూర్తయ్యాక ఆడవాళ్లందరూ మా వీదిలోని నీళ్ల సమస్య గురించి సుదీర్ఘమైన చర్చలు జరిపారు ఫలితంగా రెండు తీర్మానాలు ఆమోదించబడ్డాయి మొదటిది ఈ వీదిలోని మగవాళ్లందరూ కలసి మ్యునిసపల్ కార్పొరేషన్‌కు మరో రెండు అదనపు కుళాయిల గురించి అర్జీ పెట్టుకోటం రెండోది మా లచ్చి దురాగతాలను అరికట్టి ప్రతి ఒక్కరికి రోజూ కనీసం మూడు బిందెల నీళ్ళు దొరికే ఏర్పాటు చేయటం మొదటి తీర్మానం అమలు జరిపే బాద్యత అన్నపూర్ణ మీద వేయబడింది

రెండు రోజుల్లో మూడు పేజీల విజ్ఞాప పత్రాన్ని తయారు చేస మా వీదిలోని వాళ్లందరి చేత సంతకాలు చేయించి కార్పొరేషన్‌కు సమర్పించాను అయితే అన్నపూర్ణ మాత్రం తన మీద వేసన బాద్యతను నిర్వర్తించే ప్రయత్నంలో చాలా ఇబ్బందులకు గురైంది వీదిలోని ఆడవాళ్లందర్ని పార్టీకి ఎల్చి తనొక్కదాన్ని మినహాయించే సరికి మా లచ్చి మండిపడింది పార్టీ జరిగిన మర్నాటి నుంచి బిందెడు నీళ్లను కూడా అన్నపూర్ణకు దొరకనీయలేదు అన్నపూర్ణకు కోపం అదికమైంది

ఈ కుళాయి నీ స్వంతమనుకొన్నావా? నీళ్లన్నీ నీవే తాగేస్తే మేమంతా ఎం కావాలనుకొన్నావ్?

అంటూ అరిచింది అన్నపూర్ణ

ఈ కుళాయి మా యింటి దేవత' మా అమ్మ సెబుతుండేది ఈ కుళాయి మా లచ్చిమితో సమానమని పోతూ పోతూ మా అమ్మ దీన్ని నా సేతుల్లో పెట్టిపోయింది అందుకే ప్రతి లచ్చివారం టెంకాయ కొట్టి పూజ సేత్తాను నిన్నగాక మొన్నొచ్చావు అంత అతారిటీ సెలాయిత్తున్నావే? అంటూ మా లచ్చి ఎదురు తిరిగింది

ఈ పంపు మ్యునిసిపాలిటీ వాళ్ళు వేశారు నీళ్ళు పట్టుకొనే హక్కు అందరికీ వుంది అడ్డు తొలుగు' అంటూ అన్నపూర్ణ కొంచెం ముందుకు వెళ్లింది

ఇంతకాలానికి టీడరొచ్చిందమ్మా' రా సూద్దాం' నా తడాకా తెల్వులా వుంది' అంటూ సవాలు చేసింది మా లచ్చి

ఎం చేస్తావ్? అంటూ అన్నపూర్ణ ముందుకు వెళ్లింది మా లచ్చి అన్నపూర్ణను గట్టిగా ఓ తోపు తోసింది

అంతే' అన్నపూర్ణ పాకుడురాయి మీద కాలు వేస జారిపడింది ఈ హఠాత్సంఘటనకు మిగిలిన ఆడవాళ్ళు కోపంతో రెచ్చి పోయి బిందెలెత్తి మా లచ్చిని కొట్టబోయారు అంతలో నేను కుళాయి దగ్గరకు వెళ్లి వాళ్లను వారించి అన్నపూర్ణను లేవనెత్తాను

ఇలాంటి వాళ్లను శిక్షించేందుకు కోర్టులున్నాయి మీరెవరూ కొట్టకండి ఇప్పుడే పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేస్తాను' అంటూ అన్నపూర్ణను ఇంటి దాకా నడిపించుకు వచ్చాను వరండాలోంచి స్కూటర్‌ను బయటకు తీసుకువచ్చి అన్నపూర్ణను డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్లి ట్రీట్‌మెంట్ ఇప్పించి బ్యాంకుకు వెళ్లిపోయాను

రాత్రి ఎనిమిది గంటల ప్రాంతాన మా యింటి గేటు దగ్గరకు ఓ మనిషి తూలుతూ వచ్చి అరుస్తున్నాడు ఎవడ్రా ఆడు? నా పెళ్లాన్ని టేసనుకు అంపుతానన్నాడంట' దమ్ములుంటే




బయటకు రారా?

చదువుతున్న పుస్తకాన్ని మూసేసి లేచి నిలబడ్డాను అన్నపూర్ణ కంగారుగా నా దగ్గరకు వచ్చి ఆ వచ్చినోడు మా లచ్చి మొగుడండి' బాగా తాగి వున్నాడు నోటికి వచ్చినట్లు వాగుతున్నాడు మీరు బయటకు వెళ్లకండి అంది

ఛీ! అనూ' ఆడదానివి నీవే యిక్కడ జరుగుతున్న దురాగతాలను ఎదుర్కోటానికి సిద్ధపడినపుడు నేను పిరికివానిలా యింట్లో కూర్చోవటమా? డోంట్ వర్రీ' వీడి వ్యవహారం ఇప్పుడే తేలుస్తాను' అంటూ వరండాలోకి వచ్చాను

నేను బయటకు రావటం చూసి అక్కడ గుమికూడిన మనుషులు నాకు ఎదురుగా వచ్చి వాడు బాగా తాగి వున్నాడు సార్ మీరిక్కడే వుండండి' వాడి సంగతి మాకు వదిలేయండి? అన్నారు అందరూ కల్సి వాణ్ని అవతలకు లాక్కుపోయారు

వారం పది రోజులపాటు వీధిలో పోట్లాటలు కొట్లాటలు అధికమయ్యాయి

పోలీసులు కేసులు సాక్ష్యాలు

విరాకు అనిపించింది నాకు

అనూ వేరే ఇల్లు చూసుకొందాం' అన్నాను

ఈ పరిస్థితుల్లో మనం వెళ్లిపోతే పిరికివాళ్ల మనుకొంటారండి ఈ వీధిలో రెండు కుళాయిలు ఏర్పాటు చేశాక మనం వెళ్లిపోయినా పర్వాలేదు'

కాని అది జరిగే పనేనా? అన్నాను నిట్టూరుస్తూ

ఎందుకు జరగదండి? మొన్న రోజు మ్యునిసిపాలిటీ వాళ్లు వచ్చి వెళ్లారు ఆడవాళ్లకు మా లచ్చికి జరిగిన గలాటలో కుళాయికున్న నీళ్ల

కలువబాల

నవ వనితా పక్షపత్రిక

బాలరంజని

పిల్లల సచిత్ర మాసపత్రిక



ఇవి ఆంధ్రపత్రిక ప్రచురణలు


## పెదవులు - పదవులు

ముద్దుల చిలకరించి
పరవశింప జేస్తుంటాయి
వన జేక్షణల పెదవులు
సత్కవీంద్రుని కవితల్లాగా!
మొద్దులుగా మార్చి
మరబొమ్మల్లాగా ఆడిస్తుంటాయి
ఉన్నతాదికార పదవులు
ఐంద్ర జాలికుని మాయల్లాగా!

కె కిశోరుబాబు
కె అశోకుబాబు

## వీధి కుళాయి

పంపు విరిగిపోయింది త్వరలోనే మరో పంపును వేయమని చెప్తూ మనం పెట్టిన అర్జీ సంగతి కూడా చెప్పాము త్వరలోనే అదనపు కుళాయిలు వేయవచ్చని అందరూ అనుకొంటున్నారు' అంది అన్నపూర్ణ

నేను పంపిన అర్జీ బుట్టదాఖలు కానందుకు ఆనందం కల్గింది

మర్నాడు స్కూటర్ మిద వెళ్తుండగా మ్యునిసిపాలిటీ లారి మా వీదిలో ఎదురుపడింది దానినిండా కుళాయి గొట్టాలున్నాయి

మొత్తమ్మీద అన్నపూర్ణ అనుకొన్నది సాదించింది – అని అనుకొంటూ బ్యాంకుకు వెళ్లాను

సాయంత్రం ఇంటిక రాగానే రేడియోలో ప్రాంతీయ వార్తయి విన్పిస్తున్నాయి అన్నపూర్ణ వంటగదిలో అన్నం వార్పు తీస్తూంది

కంగ్రాట్స్ అనూ' అంటూ వంటగదిలోకి వెళ్లాను

దేనికండి? అంది చేతులు చీర కొంగుకు తుడ్చుకొంటూ

ఎందుకేమిటోయ్' ప్రొద్దున్నే మ్యునిసిపాలిటీ లారి మన వీదిలోకి వచ్చిందిగా' కొత్త కుళాయిలు వేయలేదూ? అని అడిగాను

కొత్త కుళాయిలు వేయటానికి కాదండి వాళ్ళు వచ్చింది' అంది అన్నపూర్ణ దిగులుగా

మరెందుకు?

వీదిలో జనం పోట్లాడుకొని కుళాయి విరగ్గొడుతున్నారని ఈ వున్న ఒక్క కుళాయి పీకేసి గొట్టాలను లారిలో వేసుకుపోయారు'

నాకు పిచ్చెక్కినట్టయింది

హాల్లో మ్రోగుతున్న రేడియోలోంచి ఇలా వినవచ్చింది

ప్రాంతీయ వార్తలు ముగించే ముందు విశేషాలు మరోసారి' రాష్ట్రంలో నీటి ఎద్దడిని తగ్గించే నిమిత్తం ప్రభుత్వం గట్టి చర్యలు గైకొంటూంది ప్రతి చోట మరిన్ని కొత్త కుళాయిలను మంజూరు చేయవలసిందిగా అన్ని మ్యునిసిపాలిటీలకు ఉత్తర్వులు జారి చేశారు □